నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 315 | శుక్రవారం, 10 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






# వద్దంటూనే యుద్ధం!


## మరుభూమిలో శకుని

- కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ తూట్లు
- లెబనాన్‌పై వరుసగా బాంబు దాడులు
- 250 మందికి పైగా మృతి.. వందలాది మందికి గాయాలు
- ఈ దాడులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఇరాన్
- 24 గంటల్లో హర్మూజ్ జలసంధి మూసివేత
- ఈ మార్గం తెరవకుంటే మళ్లీ దాడులు చేస్తామన్న ట్రంప్
- శాంతి ఒప్పందంపై అనుమానాలు
- లెబనాన్ అంశం శాంతి ఒప్పందంలో లేదన్న జేడీ వాన్స్

5

ఇరాన్, అమెరికా మధ్య 14 రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా ఇజ్రాయెల్ మాత్రం దాన్ని ఖాతరు చేయడం లేదు. యుద్ధ భూమిలో శకుని పాత్ర పోషిస్తూ లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తున్నది. కాగా, ఇరాన్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకుంది. అమెరికా అధ్యక్షుడు ఈ కాల్పుల విరమణకు ముందు ఇరాన్ ముందు పది ప్రతిపాదనలు ఉంచారు. **వాస్తవ తెలంగాణ :**

# ఇంటర్ విద్యార్థులకు జూన్ నుంచి మధ్యాహ్న భోజనం: భట్టి



బోనకల్ :**వాస్తవ తెలంగాణ :**అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలని, ఏ ఆయుధం తెలంగాణ బిడ్డలను నిలబెట్టలేదని, కేవలం అక్షరం ద్వారానే సమ సమాజం, అంతరాలు లేని ఆదర్శ సమాజం సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బోనకల్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్ల ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ద్వారా కూడా స్పష్టమైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డ అర్ధాకలితో బడికి పోకూడదని, అర్ధాకలితో బడికి పోయిన విద్యార్థి సరిగా పాఠాలను అర్థం చేసుకోలేడని, చదువుపై ఏకాగ్రత చూపలేడని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విద్యార్థుల మనసుకు ఎక్కవని తెలిపారు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 20 లక్షల మంది విద్యార్థులకు రానున్న జూన్ రెండు నుంచి అల్పాహార పథకం ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు తెలిపారు. విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు పెడుతుందని, ఈ పెట్టుబడి ఏది వృధా కాకూడదని ఆయన కోరారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతిబిడ్డ తాను ఎంతవరకు చదువుకుంటే అంతవరకు సౌకర్యాలు కల్పించాలని, అద్భుతమైన మానవ వనరులుగా మన విద్యార్థులను తీర్చిదిద్దాలని విద్యాశాఖను చూస్తున్న సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి వారికి కావలసిన సౌకర్యాలన్ని కల్పిద్దామని తనతో స్పష్టం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు.రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ బాగా చదువుకోవాలి ఆర్థిక వసతులు లేక, తల్లిదండ్రులు సహాయం చేయక చదువుకోలేకపోయాం అనే బాధ రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డకు ఉండకూడదనే కార్పొరేట్ వసతులతో కూడిన విద్యను రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. **(మిగతా 2లో..)**



# కేసీఆర్‌ను.. కలుస్తా!

**మనసులో మాట బైటపెట్టిన జీవన్‌రెడ్డి**

- జీవన్‌రెడ్డితో కేటీఆర్ భేటీ.. బీఆర్ఎస్ పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానం
- పార్టీ నేతలతో కలసి జీవన్ ఇంటికెళ్లిన కేటీఆర్.. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని భరోసా
- సానుకూలంగా స్పందించిన సీనియర్ లీడర్.. కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరతానని సమాధానం

సీనియర్ నేత, మాజీమంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ గురువారం జగిత్యాలలోని జీవన్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమయంలోనే తమ పార్టీలోకి రావాల్సిందిగా కేటీఆర్ ఆయనను ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, సీనియర్ నేతగా గౌరవిస్తామని భరోసా ఇచ్చారు. దీనికి సానుకూలంగా స్పందించిన జీవన్ రెడ్డి కారు ఎక్కేందుకు సూత్రప్రాయంగా అంగీకరించారు. దీనికిముందు ఉద్యమనేత కేసీఆర్‌తో కలసి మాట్లాడాలని ఉందని తన మనసులోని మాటను జీవన్‌రెడ్డి చెప్పారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తానన కేటీఆర్ అన్నారు. ఇక.. తాను కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాలని బావిస్తునట్లు కూడా జీవన్‌రెడ్డి చెప్పినట్టు తెలుస్తోంది. **వాస్తవ తెలంగాణ :**

# రేవంత్ ఫెయిల్!

## వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్‌లో సీనియర్లకు గుర్తింపు లేదు
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎవరికీ మేలు జరగలేదు
- పదేళ్ల బీఆర్ఎస్ పాలన ఎంతో బాగుంది
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో ఎవరూ గెలవబోరు
- కాంగ్రెస్ పార్టీని ఎవరూ రక్షించలేరు
- మీడియాతో జీవన్ రెడ్డి హాట్ కామెంట్స్



కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి కారు ఎక్కేందుకు సిద్ధమయ్యారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీకి ముందు జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, రేవంత్ రెడ్డి పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం కంటే పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా బాగుందని కితాబు ఇచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ఎవరికి న్యాయం చేయలేదని దుమ్మెత్తి పోశారు. అందుకే వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతలంతా ఓడిపోవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎవరూ రక్షించలేరని అన్నారు. **వాస్తవ తెలంగాణ :**



- జీవన్‌రెడ్డితో కేటీఆర్ భేటీ
- బీఆర్ఎస్ పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానం
- పార్టీ నేతలతో కలసి జీవన్ ఇంటికెళ్లిన కేటీఆర్
- పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని భరోసా
- సానుకూలంగా స్పందించిన సీనియర్ లీడర్
- కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరతానని సమాధానం

### సంజయ్ రాకతో మనస్తాపం..

1984లో కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్‌రెడ్డి 43 ఏండ్లుగా ఉత్తర తెలంగాణలోనే కీలకమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన మూడు సార్లు మంత్రిగా పనిచేశారు. 2014లో తెలంగాణ అవతరించిన తర్వాత ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన జీవన్‌రెడ్డి 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచి శాసన మండలిలో ఏకైక కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో చేర్చుకోవడంతో జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. జీవన్‌రెడ్డి వర్గానికి ప్రాధాన్యత తగ్గిపోవడం, నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదించిన వారికి పదవులను ఇవ్వకుండా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులకు ఇవ్వడం, ప్రధాన అనుచరుల్లో ఒకరు దారుణహత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల, రాయికల్ పట్టణాల్లో జీవన్‌రెడ్డి వర్గానికి చెందిన వారిని కాంగ్రెస్ పక్కన పెట్టడంతో తీవ్ర ఆవేదనకు లోనైన జీవన్‌రెడ్డి గత నెల 25న కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.

# కేసీఆర్‌ను.. కలుస్తా!

## మనసులో మాట బైటపెట్టిన జీవన్‌రెడ్డి

**వాస్తవ తెలంగాణ :** సీనియర్ నేత, కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీమంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ గురువారం జగిత్యాలలోని జీవన్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమయంలోనే తమ పార్టీలోకి రావాల్సిందిగా కేటీఆర్ ఆయనను ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, అలాగే సీనియర్ నేతగా గౌరవిస్తామని భరోసా ఇచ్చారు. దీనికి సానుకూలంగా స్పందించిన జీవన్ రెడ్డి కారు ఎక్కేందుకు సూత్రప్రాయంగా అంగీకరించారు. అంతకు ముందు కేసీఆర్‌తో కలసి మాట్లాడాలని ఉందని తన మనసులోని మాటను జీవన్‌రెడ్డి చెప్పారు. దీంతో త్వరలోనే కేసీఆర్‌తో సమావేశం ఏర్పాటు చేస్తానన కేటీఆర్ అన్నారు. ఇక.. తాను కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాలని బావిస్తునట్లు కూడా జీవన్‌రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఆ దిశగానే ఏర్పాట్లు చేయనున్నట్లు కేటీఆర్ మాట ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా కేటీ రామారావు వెంట మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, పుట్టా మధు, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, సుంకె రవిశంకర్, బిగాల గణేష్, మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ నాయకులు తుల ఉమ, రాకేష్, కొండూరి రవీందర్ రావు తదితరులున్నారు

### బీఆర్ఎస్‌కి వెళ్లాలని కార్యకర్తల అభిలాష

జీవన్‌రెడ్డి అనుచరులు, కార్యకర్తలు, సన్నిహితులతో పలుసార్లు ఏ పార్టీలో చేరితే బాగుంటుందన్న విషయమై అంతర్గత సమావేశాలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమనేత కేసీఆర్, మాజీమంత్రి కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ బలంగా ఉందని, ప్రజల ఆశయాలు, లక్ష్యాలు నెరవేర్చడానికి అందులోకి వెళ్లడమే సరైన చర్య అంటూ కార్యకర్తలు పేర్కొనడంతో జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌తో ప్రయాణాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు జూన్ నుంచి మధ్యాహ్న భోజనం: భట్టి

## (మొదటి పేజీ తరువాయి)

ఈ రాష్ట్రం బాగుపడాలని కోరి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం అయితే దురదృష్టవశాత్తు గత పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్నవారు సమృద్ధిగా ఉన్న రాష్ట్ర వనరులను దేనికోసం ఖర్చు పెట్టాలో దానికి ఖర్చు పెట్టకపోవడంతో రాష్ట్రం దోపిడీకి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పుట్టిన బిడ్డలకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో విద్యను బోధించేందుకు రాష్ట్రంలో ఒకేసారి 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ప్రతి పాఠశాలను 100 కోట్ల పెట్టుబడితో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇంగ్లీష్ మీడియం లో బోధన, క్రీడా సౌకర్యాలు, డిజిటల్ బోధన పరికరాలు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అక్కడే ఉండేలా క్వార్టర్లు సైతం నిర్మిస్తున్నామని వివరించారు. అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట చదువుకొని ఒక వసుధైక కుటుంబ భావన ఏర్పాటు చేసేందుకు ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ ఆలోచనలను అర్థం చేసుకొని సహకరించాలని డిప్యూటీ సీఎం కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తోపాటు రానున్న విద్యా సంవత్సరం నుంచి ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. మొత్తం 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మిస్తున్నాం, సెమీ రెసిడెన్షియల్ విధానంలో ఈ పాఠశాలలు కొనసాగుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు కూలీ నాలి చేసుకుని వచ్చిన సంపాదనతో గ్రామానికి వచ్చే ప్రైవేటు పాఠశాల బస్సులో తమ పిల్లలను రెడీ చేసి పంపుతున్నారని, వారు ఆర్థికంగా భారానికి గురవుతున్నారని ప్రభుత్వం గుర్తించి వారికి చేయూతను ఇచ్చేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వాహనాలు ఉదయాన్నే గ్రామాల నుంచి విద్యార్థులను తీసుకొని వస్తాయని తెలిపారు. విద్యార్థులు రాగానే వారికి అల్పాహారం ఉచితంగా అందిస్తాం, మధ్యలో వారంలో మూడు రోజులపాటు పాలు, మూడు రోజులు పాటు రాగి జావా వంటి పోషక పదార్థాలు అందిస్తామని తెలిపారు. ఆ తర్వాత మధ్యాహ్న భోజనం విద్యాబుద్ధులు నేర్పడం, సాయంత్రం పాఠశాల ముగిసిన తర్వాత విద్యార్థులను వారి ఇళ్ల వద్ద ఉచిత రవాణా సౌకర్యంతో దించి వస్తాయని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో నాణ్యమైన పోషక ఆహారంతో పాటు, క్రీడా సౌకర్యాలు, కంప్యూటర్, డిజిటల్ ఎడ్యుకేషన్ వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కంటే ఉన్నతంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఉండబోతున్నాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రైవేటు పాఠశాలలకు పేద, మధ్యతరగతి వర్గాలు ఫీజుల పేరిట చేసే ఖర్చును ఆదా చేసి ఆయా కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పరచడంతో పాటు పేద, మధ్యతరగతి వర్గాలకు ఉచితంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. పిల్లలు బాగా చదువుకునేందుకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తనకు తెలిసిన మిత్రులతో మాట్లాడి అమ్మ ఫౌండేషన్ ద్వారా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు, ఎర్రుపాలెం మండలాల్లో ఈరోజు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8, 9 ,10 తరగతుల, ఇంటర్మీడియట్ విద్యార్థిని- విద్యార్థులకు సైకిల్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ, ఖమ్మం ఆర్డీవో నక్క శ్రీనివాస్ రావు, కల్లూరు డిఎల్ పిఓ విజయలక్ష్మి, రాష్ట్ర గెడ్డంగుల సంస్థ కార్పొరేషన చైర్మన్ రాయల వెంకటేశ్వరరావు హస్తకాలల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు డి ఐ ఈ ఓ కందుల రవిబాబు, ఏపీవో రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్ కుమార్, మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి, ఎంపీడీవో రుణావత్ రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, విద్యుత్తు ఏ డి ఏ యార్లగడ్డ వెంకట ఆనంద్ కుమార్, ఏ ఈ తోకల మనోహర్, ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్.. ఫెయిల్!

## వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్‌లో సీనియర్లకు గుర్తింపు లేదు
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎవరికీ మేలు జరగలేదు
- పదేళ్ల బీఆర్ఎస్ పాలన ఎంతో బాగుంది
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో ఎవరూ గెలవబోరు
- కాంగ్రెస్ పార్టీని ఎవరూ రక్షించలేరు
- మీడియాతో జీవన్ రెడ్డి హాట్ కామెంట్స్

**వాస్తవ తెలంగాణ** కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్, మాజీ మంత్రి జీవన్ రెడి కారు ఎక్కేందుకు సిద్ధమయ్యారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీకి ముందు జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం కంటే పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా బాగుందని కితాబు ఇచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ఎవరికి న్యాయం చేయలేదని దుమ్మెత్తి పోశారు. అందుకే వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతలంతా ఓడిపోవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎవరూ రక్షించలేరని అన్నారు.



### జీవన్ రెడ్డితో కేటీఆర్ భేటీ..

కాగా, ఇవ్వాళ కేటీఆర్‌తో సమావేశం అవుతున్నట్లు జీవన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే మంచి ముహూర్తం చూసుకొని అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా జీవన్ రెడ్డిని కలిసేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాల వెళ్లారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల శివారులో కేటీఆర్‌కు ఘన స్వాగతం ఎదురయ్యింది. బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి కేటీఆర్ వెళ్లారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

### 27న కారు ఎక్కేందుకు ముహూర్తం..

కాంగ్రెస్‌తో చాలా కాలంపాటు కొనసాగిన జీవన్ రెడ్డి ఈ మధ్య కాలంలోనే ఆ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీలో తనకు సరైన గుర్తింపు లేదని, సీనియర్లను పట్టించుకోవడం లేదని ఆగ్రహంతో పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. తాను ఉండగానే గత ఎన్నికల్లో తనపై గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వడంపై ఫైర్ అయ్యారు. కొత్తవారిని చేర్చుకొని ఏళ్లతరబడి కాంగ్రెస్ జెండా మోసిన వారిని పక్కన పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఆయన ఇప్పుడు బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే బీఆర్ఎస్ అధినాయకత్వంతో చర్చించారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కారు ఎక్కబోతున్నారని తెలుస్తోంది.

# భూముల రీ సర్వేకు సహకరించండి నరసాపూర్ ఆర్డిఓ రామకృష్ణ



**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ :** నర్సాపూర్ మండలం ఎల్లాపూర్ లో భూ భారతి రి సర్వే పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఆడియో రామకృష్ణ హాజరై మాట్లాడుతూ భూముల రీ సర్వే తో ఎన్నో ఏళ్లగా గ్రామాల్లోని భూముల సమస్యలు తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్, అటవీ శాఖ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆటిపాముల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణానికి చెందిన ఆటిపాముల సత్యలక్ష్మి క్రిష్ణ దంపతుల కుమారుడైనా భరత్ చందనల వివాహ మహోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల నడుమ స్థానిక బసవ సేవాసదన్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఆటిపాముల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ నూతన దాంపత్య జీవితాన్ని సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ వివాహం అనేది రెండు మనసులకే కాకుండా రెండు కుటుంబాల కలయిక అని పేర్కొన్నారు. ఇలాంటి శు భకార్యాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. కుటుంబ బంధాలు, సాంప్రదాయ విలువలు సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీకాంత్ బుట్ట వెంకన్నబాబు లడ్డు నల్ల సాయి, ప్రేమ్, శ్రవణ్ అఖిల్, సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# బొమ్మరెడ్డిగూడెం లో లైబ్రరీ రీడింగ్ రూమ్ మంజూరు చేయండి సర్పంచ్ జైపాల్ నాయక్



**చౌటకుర్ // వాస్తవ తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 09** చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం లో ప్రజల సౌకర్యార్థం వార్తా పత్రికలు మ్యాగ్జిన్స్, పోటీ పరీక్షల పుస్తకాలు చదువుకోడానికి గ్రంథాలయ రీడింగ్ రూమ్ మంజూరు చేయాలని గురువారం నాడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ను కలిసి వినతిపత్రం అందజేసిన గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు ఓ బొమ్మరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ ఈ కార్యక్రమంలో బాబులాల్ నాయక్ , రాజు నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె కొనసాగింపు

## రెండో రోజు కూడా 100% హాజరుతో ఉద్యమం ఉధృతం




**కూకట్‌పల్లి ఏప్రిల్ 09(వాస్తవ తెలంగాణ )** విద్యుత్ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకొని ఉధృతంగా కొనసాగుతోంది.రాష్ట్రంలోని అన్ని డివిజన్లలో కార్మికులు భారీ సంఖ్యలో సమ్మెలో పాల్గొంటూ తమ డిమాండ్ల సాధన కోసం పోరాటం కొనసాగిస్తున్నారు.కార్మికుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ప్రస్తుత విద్యుత్ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్ర సమయంలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అయితే ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ హామీలు అమలు కాలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు పలు మార్లు ప్రభుత్వానికి, యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, సంస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను విస్మరించడం అన్యాయమని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని విభాగాల్లో 100 శాతం మంది కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.డిమాండ్లు: ఆర్టిసన్లకు వారి విద్యార్హతల ప్రకారం ఉద్యోగాలు కల్పించాలి,ఆర్టిసన్లకు ఏ పి ఎస్ ఈ బి రూల్స్ అమలు చేయాలి,మీటర్ రీడర్ కార్మికులకు జి ఒ నెంబర్ . 11 వెంటనే అమలు చేయాలిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రేవంత్ రెడ్డి పాలనలో వికలాంగుల సంక్షేమనికి కృషి

## కాప్రా లో వీరయ్య అద్వర్యం లో వికలాంగుల ప్రత్యేక గ్రివియన్స్...





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ముతినేని వీరయ్య ఆధ్వర్యంలో వికలాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముతినేని వీరయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా కప్రా మున్సిపాలిటీ కార్యాలయంలో వికలాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

ప్రజాపాలనలో భాగం: వికలాంగుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 ప్రాంతాల్లో ఇటువంటి గ్రీవెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఫిర్యాదుల స్వీకరణ: ఈ కార్యక్రమంలో సుమారు 96 మంది వికలాంగులు తమ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు.

చైర్మన్ ప్రతి ఒక్కరి సమస్యను సావధానంగా విని, అర్హులైన వారి దరఖాస్తులను తక్షణమే అధికారులకు ఫార్వార్డ్ చేశారు.

ప్రధాన విన్నపాలు: వికలాంగులు ప్రధానంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, పెన్షన్లు, వైద్య సహాయం మరియు ఇతర మౌలిక సదుపాయాల గురించి విన్నవించారు.

**ప్రభుత్వ పథకాలు - రిజర్వేషన్లు:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల పక్షపాతి అని కొనియాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న పలు ప్రయోజనాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు:

**కళ్యాణ లక్ష్మి:** ఇద్దరు వికలాంగులు వివాహం చేసుకుంటే కళ్యాణ లక్ష్మితో పాటు అదనంగా 2 లక్షల రూపాయల ప్రోత్సాహకం.

**రిజర్వేషన్లు:** ఇళ్ల స్థలాల కేటాయింపులో 5% రిజర్వేషన్ కోర్టు ఉద్యోగాలలో 4% రిజర్వేషన్. ఉన్నత విద్యలో 5% రిజర్వేషన్. రాజీవ్ వికాసం పథకంలో 5% రిజర్వేషన్.

క్రీడలు: వికలాంగ క్రీడాకారుల కోసం ప్రత్యేక 'పారా స్పోర్ట్స్ పాలసీ' అమలు.

**ఉపకరణాలు:** 40% పైన వైకల్యం ఉన్న వారికి అవసరమైన సహాయక ఉపకరణాల పంపిణీ.

**పాల్గొన్న ముఖ్యులు:** ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, డిప్యూటీ కమిషనర్, కప్రా.నా., జణూా, అల్వాల్ దీ=దీ కో-ఆర్డినేటర్, సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు (ూూనూం), మరియు చీూ=ణ రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్ , టి వి హెచ్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ముగింపు:** వికలాంగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, వారిని ఆర్థికంగా మరియు సామాజికంగా ఆదుకుంటామని చైర్మన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# జీడిమెట్ల లో భారీ అగ్ని ప్రమాదం

## ప్రమాదంలో మూడు పరిశ్రమలు పూర్తిగా దగ్ధమయ్యాయి , భారీ ఆస్తి నష్టం......








**జీడిమెట్ల, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** జీడిమెట్ల పారిశ్రామిక వాడలో మరోసారి సంభవించిన అగ్నిప్రమాదం అక్రమంగా కొనసాగుతున్న కెమికల్ గోదాముల భద్రతా లోపాలను బహిర్గతం చేసింది. ఐడిఎ జీడిమెట్ల పరిధిలోని ఎన్‌వీ సొసైటీ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న గోదాములో గురువారం ఉదయం చెలరేగిన మంటలు క్షణాల్లోనే సమీపంలోని ఇతర యూనిట్లకు వ్యాపించి భారీ నష్టం కలిగించాయి. ఉదయం సుమారు 7 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో ఆ ప్రాంతం నిప్పుల కొలిమిగా మారింది. మొదట ఒక కెమికల్ గోదాములో ప్రారంభమైన అగ్ని, వెంటనే పక్కనే ఉన్న స్క్రాప్ గోదాం, అనంతరం మరో కెమికల్ యూనిట్‌కు వ్యాపించింది. మంటల తీవ్రతకు దట్టమైన నల్ల పొగ ఆకాశాన్ని కమ్మేయడంతో సమీప ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు భయంతో ఇళ్లను విడిచి బయటకు పరుగులు తీశారు.ఈ ప్రమాదంలో మూడు పరిశ్రమలు పూర్తిగా దగ్ధమవగా, భారీ ఆస్తి నష్టం సంభవించింది. గోదాముల ముందు పార్క్ చేసి ఉన్న ఒక అశోక్ లేలాండ్ ఆటో, ఒక ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయాయి. అదేవిధంగా సమీప పరిశ్రమకు చెందిన రెండు భారీ క్రేన్లు మంటల్లో పాక్షికంగా దగ్ధమయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాయి. ఆరు ఫైర్ ఇంజన్ల సహాయంతో గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. మంటలు ఇతర పరిశ్రమలకు వ్యాపించకుండా అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. ముందు జాగ్రత్త చర్యగా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసి, సమీప పరిశ్రమలు తాత్కాలికంగా మూసివేశారు. ఈ ఘటనతో పారిశ్రామిక ప్రాంతాల్లో అక్రమంగా కొనసాగుతున్న కెమికల్ గోదాములపై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నివాస ప్రాంతాలకు అతి సమీపంలో ప్రమాదకర రసాయనాలను నిల్వ చేయడంపై అధికారుల నిర్లక్ష్యాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా గంపల బస్తీ ప్రాంతంలో కెమికల్ గోదాముల నుండి తరలించిన డ్రమ్ముల గోదాములు అనుమతులు లేకుండా నిర్వహించడంతోపాటు రోడ్లకు ఇరువైపులా ప్రమాదకరంగా పెడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రమాదవశాత్తు ఇటువంటి ప్లాస్టిక్ డ్రమ్ములకు మంటలు వ్యాపిస్తే జనావాసాల నడుమ అనుమతులకు విరుద్ధంగా చేపడుతున్న గోదాములతో స్థానిక ప్రజలకు ప్రాణపాయం పొంచి ఉందని ఆవేదన చెందుతున్నారు

**“ ప్రమాదాలు జరిగిన తర్వాతే తనిఖీలు గుర్తొస్తాయా?**

ఇంతకాలం అక్రమంగా గోదాములు నడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదు?” అంటూ స్థానికులు మండిపడుతున్నారు. కుత్బుల్లాపూర్ జోన్ ఏసీపీ బాల గంగిరెడ్డి మాట్లాడుతూ, అనుమతులు లేకుండా కెమికల్ గోదాములు నిర్వహించడం తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్నిమాపక అధికారి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని గోదాములపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి అవసరమైతే సీజ్ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉదయం సమయంలో ఘటన జరగడం, కార్మికులు పూర్తిగా విధుల్లోకి రాకపోవడంతో పెద్ద ప్రాణనష్టం తప్పిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఇటువంటి అక్రమ కెమికల్ గోదాములపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, పారిశ్రామిక ప్రాంతాల్లో సమగ్ర తనిఖీలు నిర్వహించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# చర్లపల్లి ఈసీ నగర్‌లో సెల్ టవర్‌కు వ్యతిరేకంగా పోరుబాట లో కాలనీవాసులు..

## సెల్ టవర్ ను ఎత్తివేసేంతవరకు ఆందోళనలు విరమించే ప్రసక్తి లేదు

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి ఈసీ నగర్ కాలనీలో కమ్యూనిటీ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను వెంటనే తొలగించాలని కాలనీవాసులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. గత నాలుగైదు రోజులుగా కాలనీవాసులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ మధ్యలో సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల రేడియేషన్ ప్రభావంతో అనారోగ్య సమస్యలు పెరుగుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సమీపంలో పార్క్ ఉండటంతో అక్కడికి వచ్చే వృద్ధులు, చిన్నారులు రేడియేషన్ ప్రభావానికి ఎక్కువగా గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, గర్భిణీ స్త్రీలు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని వారు వివరించారు. నివాస ప్రాంతంలో ఈ విధంగా సెల్ టవర్ ఏర్పాటు చేయడం సరికాదని, జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో టవర్‌లకు అనుమతులు ఇవ్వకూడదని కాలనీవాసులు పేర్కొన్నారు. ఇప్పటికే పరిసరాల్లో అనారోగ్య సమస్యలతో బాధపడు తున్నవారు, గుండె శస్త్రచికిత్స చేయించుకున్నవారు. ఉన్నారని చెప్పి, మరింత ప్రమాదం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. సమస్యపై సంబంధిత అధికారులకు, స్థానిక నాయకులకు, ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్‌కు పలు మార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు ఎలా ఇచ్చారు., ఎవరి ఒత్తిడితో టవర్ ఏర్పాటు జరుగుతోందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం కంటే ప్రైవేట్ సంస్థల లాభాలను ముందుకు పెట్టడం తగదని



మండిపడుతూ, వెంటనే పనులను నిలిపివేసి టవర్‌ను తొలగించాలని కోరారు. లేకపోతే నిరసనలను మరింత ఉధృతం చేసి పెద్ద ఎత్తున రహదారి నిరోధాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈసీ నగర్ కాలనీవాసులకు మద్దతుగా విద్యార్థులు వచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలిపారు. సెల్ టవరవద్దు ఆరోగ్యమే ముద్దు షెల్ టవర్ ను ఎత్తివేసి మా ఆరోగ్యాలను పరిరక్షించండి అంటూ మహాప్రభు అంటూ ప్రభుత్వానికి వేడుకున్నారు. గత రెండు నెలల కాలం నుండి షెల్ టవర్ కు వ్యతిరేకంగా పోరాడుతున్నామని ఇప్పటికైనా కాలనీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ గౌడ్ పద్ధతిని మార్చుకోవాలని కాలనీవాసులు హెచ్చరించారు షెల్ టవర్ యజమానితో కుమ్మక్కై సెల్ టవర్ ను నిర్మించాలని కాలనీవాసులు విమర్శించారు ప్రజల ప్రాణాలను హరించే షెల్ టవర్లను ఎత్తివేసేంతవరకు ఆందోళన కార్యక్రమాలను విరమించబమని ఈసీ నగర్ కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పట్టించుకోవాలని వారు కోరారువరకు ఈ నిరసన కార్యక్రమంలో కడియాల జనార్ధన్, లక్ష్మారెడ్డి, కడియాల రాకేష్, కొమ్ము రమేష్, ఫ్రాంచెస్, మొగులయ్య, సురేష్, కడియాల ప్రణయ్, శ్రీకర్, డేవిడ్, అభినవ్, మోహన్ రావు, రోహిత్, నాగేష్, వెంకటేష్, అశోక్, బాలలక్ష్మి, విజయలక్ష్మి, రితతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# కాప్రా లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమం ఆకస్మిక తనకి నిర్వహించినా ఎంఎంసి వినయ్ కృష్ణారెడ్డి





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం గురువారం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి కాప్రా సర్కిల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ,అర్బన్ బయోడైవర్సిటీ , ఎంటమాలజీ విభాగానికి సంబంధించిన పనులను పర్యవేక్షించారు. కుషాయిగూడ భజన మందిర్ ముందు వేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ పనులను మరియు ఇంటింటి చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ జరుగుతున్న తీరును సంబంధిత ఎస్ ఎఫ్ ఏ ను మరియు స్వచ్ఛ ఆటో డ్రైవర్తో ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం మారుతి ఎంక్లేవ్ పార్క్ ను సందర్శించి లైట్ల ఏర్పాటుకు, ఆదేశించారు, అనంతరం వాసవి శివనగర్ లో గల గ్రీన్ వేస్ట్ డంప్ స్థలాన్ని సందర్శించి అట్టి స్థలంలో ఇప్పటివరకు పేరుకుపోయిన గ్రీన్ వేస్ట్ ను వెంటనే తొలగించవలసిందిగా రామ్కీ అధికారులను ఆదేశించారు, భవాని నగర్ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారితో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. సీనియర్ సిటిజన్లకు వెంటనే ఐడి కార్డులు మంజూరు చేసే విషయమై మరియు నిబంధనల కు అనుగుణంగా మంజూరి చేయుటను వెంటనే పరిశీలిస్తామని తెలియజేశారు. భవాని నగర్ లో దోమల నివారణ కొరకై ఇంటింటికి తిరిగి ఎంటమాలజీ సిబ్బంది రసాయనాలను చల్లుతున్న పనులను పర్యవేక్షించారు. కాప్రా చెరువు నుండి ప్రథమపురి మీదుగా చక్రిపురం వరకు వెళుతున్న నాలా డి సిల్టింగ్ పనులను పర్యవేక్షించారు.వైష్ణవి ఎంక్లేవ్ కుషాయిగూడ ప్రాంతంలోని యానిమల్ కింగ్డమ్ థీమ్ పార్క్ ను సందర్శించారు. అక్కడ త్వరగా పనులను పూర్తి చేయుటకు ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ తమ విధులను అలసత్వం లేకుండా ప్రజలకు సత్వర సేవలు అందించాలని తెలియజేశారు. లేనియెడల చర్యలు తీసుకుంటామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి వివిధ విభాగాలకు చెందిన అధికారులు ఏసిపి కృష్ణమూర్తి టి పి ఎస్ తుల్జా సింగ్, డి ఈ బాలకృష్ణ, ఏ ఈ స్రవంతి, డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి యు బి డి మేనేజర్ అనిల్, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, రాంకీ క్లస్టర్ ఇంచార్జ్ వేణు జోనల్ ఇంచార్జ్ కృష్ణ, సర్కిల్ ఇంచార్జ్ నవీన్కుమార్ రెడ్డి, సూపర్వైజర్ శృతి, జవాన్ రాజన్ సుధీర్ ఎస్. ఎఫ్.ఏ, కె.లక్ష్మీ శివకృష్ణ పాల్గొన్నారు.

# జీడిమెట్ల సర్కిల్ లో రహదారులపై అక్రమణాలను తొలగించిన అధికారులు...





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని ప్రసూన నగర్, నందిని మెడికల్ షాప్, శ్రీనివాస్ నగర్, కాకతీయ నగర్, దుర్గా ఎస్టేట్ 3 టెంపల్ , వేంకటేశ్వర టెంపల్ దండమూడి ఎంక్లవివే లో ఉన్న రహదారిపై అక్రమ ఆక్రమణలను సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు తొలగించడం జరిగింది. సర్కిల్ పరిధిలో రహదారులపై అక్రమ ఆక్రమణలు చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఉప కమిషనర్ డి శంకర్ సింగ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, ఏసీపీ జీషన్ , టీపీఎస్ మచేందర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.డెప్యూటీ కమిషనర్, జీడిమెట్ల సర్కిల్-55, కుత్బుల్లాపూర్ జోన్, సైబరాబద్ మున్సిపల్ కార్పొరేషన్.

# మౌలిక వసతులను మరింత మెరుగు పరిచి కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ...





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** గురువారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు సర్కిళ్లకు చెందిన జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులతో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ నియోజకవర్గంలోని నూతన అభివృద్ధి పనులు, నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంజూరైన 32 కోట్ల విలువగల పనులను పూర్తి చేయాలని, అలాగే నూతనంగా 72 కోట్ల నిధుల వ్యయంతో రూపొందించిన ప్రతిపాదనలకు త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రజా అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా వివిధ డివిజన్లో పరిధిలోని బస్తీలు, కాలనీలలో నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రాధాన్యత క్రమంలో నూతన సిసి రోడ్లతో పాటు రోడ్డు ప్యాచ్ వర్క్ నిర్మాణ పనులు, భూగర్భ డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు పనులను చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులను కల్పించాలి. పెరుగుతున్న పట్టణీకరణ, జనాభాకు అనుగుణంగా మెరుగైన మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా అవసరమైన చోట భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులను చేపట్టి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ శ్రీకాంతి, ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈఈలు పాపమ్మ, సంధ్య, డి. విరాట్ రాజ్, వసంత, బాల మురళీ, ఏఈలు అనురాగ్, కళ్యాణ్, గోపాల క్రిష్ణ, ప్రవీణ్ కుమార్, సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జెపి కాలనీ డివిజన్ పరిధిలోని MG రోడ్డులో పర్యటించిన మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ :** జెపి కాలనీ డివిజన్ లోని రోడ్డులో గల డ్రైనేజ్ జామ్ అవ్వడం వల్ల మురుగు నీరు ఇంట్లోకి వస్తుందని పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కి తెలియజేయగా వీ+ రోడ్డులోని డ్రైనేజీ వ్యవస్థను మెట్టు కుమార్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలో చెత్తా చెదారం పేరుకుపోవడం వల్ల కొన్ని చోట్ల డ్రైనేజీ జామ్ అవ్వడంతో మెట్టు కుమార్ యాదవ్ సిబ్బందితో పూడిక తీత పనులు చేయించడం జరిగింది. అనంతరం కాలనీవాసులతో మెట్టు కుమార్ యాదవ్ గారు ముచ్చటించడం జరిగింది. పదవిలో లేకపోయినా ప్రజలకు ఇబ్బంది కలగకూడదని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మెట్టు కుమార్ యాదవ్ తెలియజేశారు.

## ఇంటిగ్రేడ్ స్కూలు తరలిస్తే రణరంగమే- జిన్నారం కాంగ్రెస్ నాయకులు

### గూడెం మహిపాల్ రెడ్డి కలెక్టర్ కి చేసిన ఫిర్యాదు వెంటనే ఉపసంహరించుకోవాలి జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్



**జిన్నారం వాస్తవ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ నల్తూరు గ్రామంలో మంజూరైన ఇంటిగ్రేడ్ స్కూల్ ని కక్షపూరితంగా కావాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పోచారం గ్రామానికి మంజూరు చేయాలని కలెక్టర్ కి రాతపూర్వకంగా ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మున్సిపాలిటీ నల్తూరు గ్రామంలో మంజూరు చేసిన ఇంటిగ్రేడ్ స్కూల్ ని యధావిధిగా నల్తూరు లోనే ఏర్పాటుకు పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు. గతంలో కూడా జిన్నారం మండలానికి తీవ్ర అన్యాయం చేశారని మోడల్ స్కూల్ మండల కేంద్రంలో ఉండాల్సిన మోడల్ స్కూల్ ని బొల్లారం కి తరలించడంలో కొంతమంది నాయకులు వాటాలు పంచుకున్నారని గుర్తు చేశారు. మరి అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తరలించడం విషయంలో కూడా నాయకులు వాటాలు పంచుకుంటున్నారా అని ప్రశ్నించారు . ఏది ఏమైనా ఇంటిగ్రేట్ స్కూల్ కచ్చితంగా డిన్నర్ మున్సిపాలిటీ నల్తూరు గ్రామంలో ఏర్పాటు చేస్తామని అవసరమైతే మా పటాన్ చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి అలాగే మంత్రివర్యులు దామోద రాజనర్సింహ గారికి ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి కలిసి తొందరగా స్కూల్ పనులు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ వడ్డే కృష్ణ. అండూర్ కౌన్సిలర్ పర్వతాలు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం అందించిన చిలుముల గోవర్ధన్ రెడ్డి



**జిన్నారం వాస్తవ తెలంగాణ :** పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మున్సిపాలిటీ జిన్నారం మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డ్ లోని వడ్ల స్వప్న శ్రీనివాస్ గోడ ప్రథమ పుత్రిక (ఆడపిల్ల) శ్రావణి వివాహానికి సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్థం సహాయం అందించిన చిలుముల గోవర్ధన్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ కౌన్సిలర్ శిల్ప నాగరాజ్ యాదవ్ మరియు గ్రామ పెద్దలు కొశీనే సత్తయ్య, దుబ్బాక కొమురవెల్లి, తెనిగేఆంజనేయులు,ఎల్లనగారి యాదగిరి, సీత రాజు, మల్లేష్, హనుమంతు, లింగం తదితరులు పాల్గొనడం జరిగింది.

## బేటి బచావో--బేటి పడావో కింద కుట్టు యంత్రాల పంపిణీ, శిక్షణ ప్రారంభం






**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ :** జిల్లాలో మహిళల ఆర్థిక స్వావలంబనకు మరొక ముందడుగు పడింది. బేటి బచావో--బేటి పడావో పథకం కింద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, కుట్టు యంత్రాల పంపిణీతో పాటు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో--బేటి పడావో పథకం కింద గురువారంసంగారెడ్డి స్థానిక బాలసదనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులు, చదువు మధ్యలో మానేసిన వారు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బేటి బచావో--బేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ, బ్యూటీషియన్ శిక్షణలతో మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని మహిళలకు సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ మాట్లాడుతూ మహిళలు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారిణి లలితా కుమారి మహిళా శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ,డిసిపిఓ రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాలనీలకు మంచి నీరు అందించండి

### జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ :** పటాన్ చెరు నియోజకవర్గంలోని జలమండలి పరిధిలోగల నూతన కాలనీలకు సైతం రక్షిత మంచినీరు అందించేందుకు నిధులు కేటాయించాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరారు. గురువారం హైదరాబాద్ లోని జలమండలి కార్యాలయంలో ఎండి అశోక్ రెడ్డి ని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామం, రాజరాజేశ్వరి కాలనీ ఫేజ్ 2, సృజన లక్ష్మీ కాలనీ ఫేజ్ 4, టైలర్స్ కాలనీ, లింగమయ్య కాలనీ, కె ఎన్ ఆర్ కాలనీలలో మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత వేసవి కాలంలో ప్రతి రోజు ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు. పైన పేర్కొన్న కాలనీలలో నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని.. రెండు కోట్ల నిధులు మంజూరు చేస్తే నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి.. అతి త్వరలో నిధుల మంజూరుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ పేర్కొన్నారు.

## నేడే కేఎస్ పీపీ నాలుగో స్నాతకోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరు కానున్న నీతి ఆయోగ్ పూర్వ సీఈఓ అమితాబ్ కాంత్



పటాన్‌చెరు వాస్తవ తెలంగాణ :గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) 2026 బ్యాచ్ విద్యార్థుల కోసం నాలుగో పట్టభద్రుల దినోత్సవాన్ని శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్నారు. ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలువనున్న ఈ కార్యక్రమంలో 35 మంది పట్టభద్రులు ప్రజా విధానం, పరిపాలనా రంగంలోకి అడుగుపెడుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ మాజీ ముఖ్య కార్యనిర్వహణాధికారి, భారతదేశపు జీ-20 షెర్పా అయిన అమితాబ్ కాంత్ విచ్చేస్తున్నారు. విశిష్ట సంస్కర్త, మేధో నాయకుడైన ఆయన, భారతదేశపు జీ-20 అధ్యక్షత సమయంలో కీలక పాత్ర పోషించి, చారిత్రాత్మకమైన న్యూఢిల్లీ నాయకుల ప్రకటనకు తోడ్పడ్డారు. ప్రజా సేవలో విశిష్టమైన వృత్తి జీవితం గడిపిన అమితాబ్ కాంత్, స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, వ్యాపార సౌలభ్య సంస్కరణల వంటి పరివర్తనాత్మక కార్యక్రమాలకు నాయకత్వం వహించి, భారతదేశ ఆర్థిక, పాలనా స్వరూపాన్ని గణనీయంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులైన విద్యార్థుల బృందం యొక్క విజయాలను వేడుకగా జరుపుకోవడంతో పాటు, సమ్మిళిత వృద్ధికి, దేశ నిర్మాణానికి అంకితమైన భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో కేఎస్ పీపీ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించనున్నారు.



# వద్దంటూనే.. యుద్ధం!

## మరుభూమిలో శకుని

| కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ తూట్లు | లెబనాన్‌పై వరుసగా బాంబు దాడులు | 250 మందికి పైగా మృతి.. వందలాది మందికి గాయాలు |
|---|---|---|

- ఈ దాడులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఇరాన్
- 24 గంటల్లో హర్మూజ్ జలసంధి మూసివేత
- ఈ మార్గం తెరవకుంటే మళ్లీ దాడులు చేస్తామన్న ట్రంప్
- శాంతి ఒప్పందంపై అనుమానాలు
- లెబనాన్ అంశం శాంతి ఒప్పందంలో లేదన్న జేడీ వాన్స్



ఇరాన్, అమెరికా మధ్య 14 రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా ఇజ్రాయెల్ మాత్రం దాన్ని ఖాతరు చేయడం లేదు. యుద్ధభూమిలో శకుని పాత్ర పోషిస్తూ లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తున్నది. కాగా, ఇరాన్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకుంది. అమెరికా అధ్యక్షుడు ఈ కాల్పుల విరమణకు ముందు ఇరాన్ ముందు పది ప్రతిపాదనలు ఉంచారు. ఇందులో అతి ముఖ్యమైన ప్రతిపాదన హర్మూజ్ జలసంధిని తెరవడం. ఇందుకు ఇరాన్ అంగీకరించింది. కానీ, తాజాగా ఇరాన్ హర్మూజ్‌ను మూసివేసినట్లు తెలిపింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులపై నిరసన మూసివేసినట్లు స్పష్టం చేసింది. ఓ వైపు అమెరికా కాల్పుల విరమణ ప్రకటించినప్పటికీ.. ఇజ్రాయెల్ మాత్రం ఇరాన్‌పై దాడులు తీవ్ర తరం చేసింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఇరాన్ హర్మూజ్‌లో ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలను బంద్ చేసింది.

వాస్తవ తెలంగాణ :

## లెబనాన్‌పై భీకరదాడి..

తాజాగా లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు జరిపింది. అమెరికాఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ కూడా భాగమేనని ఇరాన్ వాదిస్తోంది. అయితే, ఇజ్రాయెల్ మాత్రం ఈ ఒప్పందానికి లెబనాన్‌తో సంబంధం లేదని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్ లెబనాన్‌పై చరిత్రలో ఎన్నడూ లేనంత స్థాయిలో విరుచుకుపడింది. 100కు పైగా హిజ్బుల్లా కమాండ్ సెంటర్లు, సైనిక స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో సుమారు 254 మంది ప్రాణాలు కోల్పోగా, 800 మందికి పైగా గాయపడ్డారు. దీంతో ఇరాన్ ఆగ్రహించింది. “జియోనిస్ట్ (ఇజ్రాయెల్) దాడులకు నిరసనగా హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలను తక్షణమే నిలిపివేస్తున్నాం. కాల్పుల విరమణ అనేది అన్ని రంగాల్లో అమలు కావాలి, లేదంటే ఎక్కడా ఉండదు” అని ఇరాన్ పార్లమెంటరీ కమిటీ ప్రతినిధి ఇబ్రహీం రెజాయ్ ఘాటుగా స్పందించారు. ఈ నిర్ణయంతో మారోసారి ప్రపంచ దేశాల చమురు సరాఫరకు ఇబ్బందిగా మారింది.



## ట్రంప్ వార్నింగ్...

తాజాగా మరోసారి అధ్యక్షుడు ట్రంప్.. ఇరాన్‌కు డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఈసారి శాంతి ఒప్పందం కుదరకపోతే మునుపటి కంటే భీకరంగా దాడులు ఉంటాయని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ప్రస్తుతం ఇరాన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న అమెరికా నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది, అలాగే అదనపు ఆయుధ సామగ్రి అన్నీ అక్కడే కొనసాగుతాయని తెలిపారు. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా నిర్మూలించే వరకు ఈ మోహరింపు కొనసాగుతుందని తేల్చి చెప్పారు. అసలైన ఒప్పందాన్ని పూర్తిగా అమలు చేసే వరకు అమెరికా వెనక్కి తగ్గదని ట్రంప్ స్పష్టం చేశారు. ఏదైనా కారణంతో ఒప్పందం అమలు కాకపోతే మాత్రం.. గతంలో ఎప్పుడూ చూడని విధంగా మరింత భారీ స్థాయిలో యుద్ధ చర్యలు ప్రారంభమవుతాయని హెచ్చరించారు.



## లెబనాన్‌కు ఈ ఒప్పందం వర్తించదు: జేడీ వాన్స్

ఈ వ్యవహారంపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పందించారు. కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్ కోసం కాదని.. ఈ విషయంలో ఇరాన్ పొరబడుతోందని తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు వర్తిస్తుందనే దానికి అమెరికా అంగీకరించలేదని జేడీ వాన్స్ తేల్చి చెప్పారు. ఈ ఒప్పందంలో లెబనాన్ కూడా ఉందని టెహ్రాన్ ప్రతినిధులు భావించారని.. అయితే వాస్తవానికి అమెరికా దానికి అంగీకరించలేదన్నారు. ఇది ఒక సహేతుకమైన అపార్థం వల్ల జరిగిందని అనుకుంటున్నానని బుడాపెస్ట్‌లో విలేకరులతో జేడీ వాన్స్ అన్నారు.



## ఇస్లామాబాద్‌కు జేడీ వాన్స్ బృందం

ఇదిలా ఉంటే ఇరాన్‌తో శాంతి చర్చల బృందానికి జేడీ వాన్స్ నాయకత్వం వహించనున్నారు. తొలి విడత చర్చలు ఏప్రిల్ 11వ తేదీన ఇస్లామాబాద్‌లో జరగనున్నాయి. ఇందుకోసం జేడీ వాన్స్ బృందాన్ని ట్రంప్ పాకిస్థాన్‌కు పంపిస్తున్నారు. అయితే.. తాజాగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న నేపథ్యంలో శాంతి చర్చలు ఎలా ముందుకు సాగుతాయన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# పాఠశాల స్థలం కబ్జా కు యత్నం

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి మెదక్ ఎంపీ రఘునందన్ డిమాండ్



పటాన్ చెరు వాస్తవ తెలంగాణ : పటాన్ చెరు పట్టణం నడిబొడ్డున వున్న జిల్లా పరిషత్ హై స్కూల్ స్థలం కబ్జాచే సేందుకు యత్నిస్తున్నారని,ఇందులో భాగంగానే పాఠశాల భవనాన్ని రాత్రికి రాత్రి కూల్చి వేశారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.ఈ విషయంలో కలెక్టర్ తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు.గురువారం పటాన్చెరు శ్రీనగర్ కాలనీలో మంగళవారం రాత్రి కూల్చి వేసిన పాఠశాల భవనాన్ని బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఫోన్ చేసి కలెక్టర్ కు,డీసీపీ కి ఫిర్యాదు చేసేవరకు కూల్చివేతలు కొనసాగాయని తెలిపారు.జాతీయ రహదారి విస్తరణకు పాఠశాల అడ్డుగా లేకున్నా ఎందుకు కూల్చివేశారు,ఎవరు కూల్చారు,ఎవరి ఆదేశాలతో కూల్చారో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రహరికి ముందు ఉన్న దుకాణాలు



తొలగించకుండా ప్రహరీ నుంచి పది అడుగుల దూరంలో ఉన్న భవనాన్ని రాత్రికి రాత్రి ఎందుకు కూలచాల్సి వచ్చిందని ప్రశ్నించారు. 1962 కు పూర్వం నుంచే అక్కడ పాఠశాల ఉందని,భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ప్రొసీడింగ్స్ చూపిస్తూ,సర్వే రిపోర్ట్ లను సైతం ఆయన ప్రదర్శించారు.స్థానికంగా ఉన్న కొందరు ఆ భూమి పై వివాదం సృష్టించి కింది కోర్టు నుంచి సుప్రీం కోర్ట్ వరకు అన్నికోర్టుల్లోనూ ఓడిపోయారని గుర్తు చేశారు.పాఠశాల స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు కబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ విషయంలో జిల్లాకలెక్టర్ స్పందన పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు.వెంటనే అధికారులను పంపి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ఉదాసీనంగా వ్యవహరించారని ఆరోపించారు.ఇప్పటికైనా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

జాతీయ రహదారి విస్తరణకు,పాఠశాల కూల్చి వేతకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

# చిరు వ్యాపారుల జోలికి వెళ్ళకండి - టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ :** సంగారెడ్డి పట్టణంలో చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ వాటిపైనే ఆధారపడి జీవిస్తున్న చిరు వ్యాపారస్తుల జోలికి వెళ్లొద్దంటూ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు. రోడ్డు పక్కన గల డబ్బాలు పండ్ల బండ్లు, తోపుడు బండ్లు,పాన్ డబ్బాలు, పానీ పూరి బండ్లు, పూల బండ్లు పై బతికే పేదల జోలికి వెళ్లొద్దని వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని డబ్బాలు తీయవద్దని అన్నారు. ఒకవేళ వెళ్ళవలసి వస్తే తన దృష్టికి తెచ్చిన తర్వాతే వారి దగ్గరకు వెళ్లాలని మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు సూచించారు.

# ప్రజా అభీష్టం మేరకే నల్తూర్ గ్రామంలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి సానుకూలం

**జిన్నారం వాస్తవ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ నల్తూరు గ్రామంలో ఇంటిగ్రేటెడ్



స్కూల్ పై నిన్న కలెక్టర్ తో మాట్లాడిన విషయంపై క్యాంపు కార్యాలయంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి జిన్నారం మున్సిపల్ నల్తూరు గ్రామం లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొనసాగించాలని జిన్నారం మున్సిపల్ చైర్మన్ నా కీర్తి జనార్ధన్ కౌన్సిలర్ ల ఆధ్వర్యంలో కలిసి మెమోరండం ఇవ్వడం జరిగింది దీనికి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి జిన్నారం మున్సిపల్ ప్రజలు ఎక్కడ కోరుకుంటే అక్కడే కొనసాగిస్తాను అని సానుకూలంగా స్పందించి మాట ఇవ్వడం జరిగింది, ఇట్టి విషయంపై జిన్నారం మున్సిపల్ చైర్మన్ నకీర్తి జనార్ధన్ మాట్లాడుతూ నల్తూరు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంలో అపోహలు అనుమానాలు పెంచుకోవద్దని ప్రజా అభీష్టం మేరకే స్కూల్ నిర్మాణం అభివృద్ధి దిశగా నల్తూర్ గ్రామం లోనే చేపడతామని ఈ సందర్భంగా వెల్లడించడం జరిగింది, కార్యక్రమంలో చైర్మన్ నకిర్తి జనార్ధన్ తో పాటు కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, బేలే కృష్ణ నాయకులు శంకరప్ప ఆదిరామకృష్ణ కొడకంచినాగరాజు పెద్దమ్మ గూడెం నాగరాజు మాజీ సర్పంచులు యాదయ్య శ్రీశైలం యాదవ్ నల్తూరు మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ కృష్ణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఇంద్రధనస్సు దినపత్రిక ఏప్రిల్ 10 నర్సాపూర్ న్యూస్** అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎస్పీ... డి.వి శ్రీనివాసరావుఅధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 13వ తేదీన గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ . డి. వి శ్రీనివాసరావు. మాట్లాడుతూ, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమంలో పోలీసులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరగా ఏర్పాటు చేయండి - ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి

**పటాన్చెరు వాస్తవ తెలంగాణ :** పటాన్చెరులో యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్



స్కూల్స్ పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి కోరారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రావీణ్యను కలిసి ఈ విషయాన్నీ విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుపొందిన పటాన్ చెరు లో యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తే ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఆ దిశగా స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ స్కూల్ తో పటాన్చెరు వంటి పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు, పేద ప్రజల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు వీలు అవుతుందన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఎక్కడ పనులు పెండింగ్ లో లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. దీనికి స్పందించిన కలెక్టర్ పటాన్ చెరు నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం కోసం 20 ఎకరాల భూమిని కేటాయించి, ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. నిర్మాణపు పనులు అతి త్వరలో ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.

# కాప్రా ప్రెస్ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం, క్లబ్ నూతన కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణ లో ప్రముఖులు..

## జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విటల్ నాయక్



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ఈరోజు కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి మాజీ మేయర్ శ్రీ బొంతు రామ్మోహన్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ – జర్నలిజం వృత్తి విలువలతో కూడుకున్న సేవ అని కొనియాడారు. విలేకరులు జాతీయ,అంతర్జాతీయ, స్థానిక సమాచారాలను సేకరిస్తూ ప్రజలకు సమాచారాన్ని అందిస్తూ సమాజాభివృద్ధికి బాటలు వేస్తారన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ నూతన అధ్యక్షులుని కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కప్రా మదర్ కమిటీ నూతన సభ్యులు, కాప్రా కమిటీ సభ్యులు,కొత్త రామారావు, బొంతు రామ్మోహన్ శ్రీదేవి యాదవ్,కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి , కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు , జిల్లా ఏ ఎం సి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు , కాప్రా డిజైన్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి సత్యనారాయణ, టిల్లుయాదవ్, మనోజ్ కుమార్, ఆకుల సంతోష్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం - టీజీఐఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ :** కుట్టు మిషన్ల పంపిణీ, బ్యూటీషియన్ కోర్సుల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగు పడుతుందిలి: కలెక్టర్ ప్రావీణ్యసంగారెడ్డి జిల్లాలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో -- బేటి పడావో (దీదీద్రూ) పథకం కింద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది.ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులు, చదువు మధ్యలో మానేసిన వారు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిలిచింది.ఈ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా బాలసదనంలో టీజీఐసీసీ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మరియు జిల్లా కలెక్టర్ శ్రీ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మొక్కల నాటకం కూడా నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి టీజీఐసీసీ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ శ్రీ ప్రావీణ్య గారు మాట్లాడుతూ, బేటి బచావో -- బేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ మరియు బ్యూటీషియన్ శిక్షణల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ,ఎఝూశీ రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు రమేష్, అశ్విన్, నాయకులు శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ :** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ కి చెందిన సలీమ్(51) ఆకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మల్లేష్, ఖాజా, నాగరాజు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం




**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ :** ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించడం ద్వారా సమాజాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద నాలుగో రోజు ఎయిడ్స్ పై అవగాహన, నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రెడ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత ,డి సి హెచ్ ఎస్ శివ దయాల్, నర్సింగ్ కాలేజ్ బాలికలు హాజరై, ఈ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రతిభా సింగ్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి రామ్ దాస్ చౌరస్తా వరకు ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పిస్తూ ఈ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎయిడ్స్ (HIV / AIDS) వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఎయిడ్స్ ఒక నివారించలేని (incurable) వ్యాధి అయినప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చని తెలిపారు.అసురక్షిత లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్తం (Infected Blood Transfusion), వాడిన సిరంజీల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ సురక్షిత పద్ధతులను పాటిస్తూ, జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లాలో కూడా (385) హెచ్.ఐవిఎయిడ్స్ కేసులు) బాధితులకు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వఆస్పత్రిలో లో గల ఏఆర్టీ కేంద్రంలో అవసరమైన చికిత్స అందిస్తున్నామన్నారు. . ఈ మేరకు బాధితులు భయపడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని సూచించారు. రాందాస్ చౌరస్తాలో ఎయిడ్స్ నివారణపై అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ. ఎటువంటి భయోందాలకు గురికాకుండా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించుకోవాలని పాజిటివ్ అని నిర్ధారణ అయితే తగు జాగ్రత్తలు తీసుకుంటూ హెచ్ఐవి వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో, పట్టణాల్లో ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు కళాజాతలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని, వ్యాధి గురించి సరైన సమాచారం తెలుసుకోవాలని కోరారు.ర్యాలీలో వైద్య అధికారులు, ఆశాలు, సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతిలో ప్లకార్డులు పట్టుకొని "ఎయిడ్స్ నివారణ" నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్ ,ఇతర సంబంధిత వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్జీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్ లతో అప్పుల పాలైన యువకుడు

## బెట్టింగ్ యాప్ లకు బానిసలు గా మారుతున్న యువకులు

## బెట్టింగ్ యాప్ ల ద్వారా బెట్టింగ్లకు పాలై అప్పుల పాలైన యువకుడు



**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ :** పని నిమిత్తం నర్సాపూర్లో ఒక ఫోన్ షాప్ లో పనిచేస్తున్న యువకుడు ఇంటి నుంచి టిఫిన్ బాక్స్ కట్టుకొని మొబైల్ షాప్ కు వెళ్తా అని చెప్పి వెళ్లి సాయంత్రం తిరిగి రాకపోవడంతో తండ్రి అయిన నాగభూషణం నర్సాపూర్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. నర్సాపూర్ కు చెందిన తెరువెల్లి నాగభూషణం వా/వా చంద్రయ్య, 48 సంవత్సరాలు, వృత్తి : ఆటో డ్రైవర్, కులం : లింగయత్. గ్రామం : నర్సాపూర్. నాగభూషణంకు ఇద్దరు పిల్లలు ఒక పాప ఒక కొడుకు కొద్దిరోజులుగా నాగభూషణం కొడుకు అయినా చరణ్ బెట్టింగ్ ఆడుతున్నాడని,ఆ బెట్టింగ్ ద్వారా అప్పులు కావడంతో తేదీ 1/04/26 నాడు మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంటి నుంచి భోజనం చేసుకొని మొబైల్ షాప్ కు వెళ్లి వస్తానని తిరిగి రాకపోవడంతో చరణ్ స్నేహితులకు మరియు బంధువుల వద్ద వెతికి నా ఎలాంటి జాడ తెలియక పోవడంతో నర్సాపూర్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. కంప్లైంట్ తీసుకొని ఫిర్యాదు చేస్తామన్న నర్సాపూర్ ఎస్ ఐ రంజిత్ కుమార్.

# శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం





**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ :** బూత్ కమిటీలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మద్దతు కోరుతూ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలి...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్.మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో బూత్ కమిటీలు పూర్తి, పార్టీ బలోపేతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్ ,రవీందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్ మరియు ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేళ్లు సమయం ఇచ్చాం, ఏమైనా చేస్తారేమోనని, ఇప్పటికీ ఇంకా అవే మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూనే ఉన్నారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, దీని కోసం మన నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో బూత్ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు,

అలాగే బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీల సభ్యులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, మనం ప్రజలకు చేరువగా ఉంటే ప్రజల మద్దతు మనకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను వివరించి వీలైనంత ఎక్కువ మందిని పార్టీ లోకి ఆహ్వానించాలని కోరారు, నాయకులు ,కార్యకర్తలందరూ పార్టీ బలపేతానికి కృషి చేయాలన్నారు, అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,అశోక్ కురుమ,రవీందర్ రావు, బుచ్చిరెడ్డి,వసంత్ యాదవ్, కేశవరావు , రామరాజు రాధాకృష్ణ యాదవ్ ,అనిల్ గౌడ్, మాణిక్ రావు, కృష్ణశీ రాజు,రాజేష్ గౌడ్, పద్మ, సింధు రెడ్డి,బిందు ,విజయలక్ష్మి,దుర్గాప్రసాద్, మొదలగువారు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ ఐ ఆర్ పైన అవగాహన సమావేశం



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ ఐ ఆర్ పైన అవగాహన సమావేశం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు స్టేట్ లీగల్ సెల్ కార్యక్రమ ఇంచార్జ్ ఆంటోనీ రెడ్డి స్టేట్ లీడర్ సోలోకర్ హరిబాబు పద్మజా ఎస్ ఐ ఆర్ పైన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి.ప్రధాన కార్యదర్శులు కొల్కూర్ రాజశేఖర్ రెడ్డి జగన్ కార్యక్రమం డిస్టిక్ ఇన్చార్జ్ పోచారం రాములు . కిసాన్ మోచ జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి . సంగారెడ్డి కార్యక్రమం కన్వీనర్ ప్రవీణ్ యాదవ్ . నరేన్ దేశ్పాండే పటాన్ చెరు మండల ఇంచార్జ్ కూతురు రవీందర్ ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇన్చార్జ్. సంజీవ మరియు జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794